APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | 8సంపుటి : 01 సంచిక : 235 | పేజీలు : 04 వెల రూ. 2/- | శనివారం 17-10-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 235 | PAGES : 04 PRICE : 2 | SATURDAY 17 OCTOBER 2026

## బంగ్లాదేశ్ తరహాలో భారత్‌లో పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయతం

- భారత్‌లో బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్, దాని రాజకీయ మిత్రపక్షాలు ప్రయతిస్తునాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.
- ప్రజాస్వామ్యాని కాపాడుతునామనే పేరుతో రాజకీయ అస్థిరతను సృష్టించేందుకు ప్రయతిస్తునాయని విమర్శించారు.




భారత్‌లో బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్, దాని రాజకీయ మిత్రపక్షాలు ప్రయతిస్తునాయని మిగతా 2లో

## వారికి మీరైనా వివరించండి...! లేదా నను చెప్పమంటారా...!"

- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై రాహుల్ గాంధీ విమర్శలు
- విదేశాంగ మంత్రి జైశంకర్‌ను 'రూబియో సిబ్బంది' అంటూ పరోక్షంగా వ్యాఖ్యలు
- విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉనారంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్



అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనకు ముందే రాజకీయ వివాదం నెలకొంది. ఈ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, మిగతా 2లో

## 'ప్రతి రక్తదాతా.. జీవదాతే'.. పేదల జీవితాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భరోసా




- విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధునిక బ్లడ్ బ్యాంక్, తలసేమియా కేర్ సెంటర్ ప్రారంభం
- ఆరోగ్యంగా ఉన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చిన నారా భువనేశ్వరి
- గిరిజన ప్రాంతాల్లో మొబైల్ క్లినిక్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తునామని వెల్లడి
- తలసేమియా చినారులకు ఉచితంగా రక్తం, మందులు అందిస్తామని హామీ
- నెల రోజుల్లో అనంతపురంలోనూ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు సనాహాలు

రక్తదానం కేవలం దానం మాత్రమే కాదని, అది మరో మనిషి ప్రాణానికి ఇచ్చే భరోసా అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అనారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన కుటుంబం పడే ఆవేదనను అర్థం చేసుకుని, పేద రోగులకు అండగా నిలవాలనే లక్ష్యంతోనే ఈ సేవా కార్యక్రమాలను విస్తరిస్తునట్లు తెలిపారు. విజయవాడలో ఎన్టీఆర్ మెమోరియల్ మిగతా 2లో

## తయారీ కేంద్రాని కూడా ఏర్పాటు చేయండి

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం
- తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది.
- ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాని ఏర్పాటు చేయనునట్లు ఆ సంస్థ ప్రకటించింది.
- ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనునాయి.
- శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది.

**తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ**



తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాని ఏర్పాటు చేయనునట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనునాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. మిగతా 2లో

## రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తునారా?



- అజిత్ దోవల్‌ను రాజకీయాల్లోకి లాగుతునారు
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతునారని, దేశంలో ఓటు చోరీ జరగలేదని అనారు.

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతునారని, దేశంలో ఓటు చోరీ జరగలేదని అనారు.ఎనికల సంఘం, ఈవీఎంలపై కాంగ్రెస్ చేస్తున ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. కాంగ్రెస్ గెలిస్తే జ్ఞానేశ్ కుమార్, ఈవీఎంలను లక్ష్యంగా చేసుకుంటునారని విమర్శించారు. మిగతా 2లో

## మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ.. ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది

**సీఎం చంద్రబాబే హింసను ప్రోత్సహిస్తునారని తీవ్ర ఆరోపణ**

- పుంగనూరులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై దాడి జరిగిందన జగన్
- ఓటమి భయంతోనే అధికార కూటమి దాడులకు పాల్పడుతోందని విమర్శ
- రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో దాడి జరిగిందంటూ ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో దాడి జరిగిందంటూ ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటువంటి దాడులను ప్రోత్సహిస్తూ పాలిస్తునారని ఆయన మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎనికల్లో నామినేషన్లు వేసేందుకు వెళుతున వైసీపీ అభ్యర్థులను, మిగతా 2లో

## హైదరాబాద్ కేంద్రంగా ఫేక్ డిఫెన్స్ కంపెనీలు



ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు..

1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్

ఎల్‌నినో హెచ్చరికలునా ముందస్తు చర్యలు లేవు

1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ..

తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

## 6వ రోజు దసరా ఉత్సవాలు.. దుర్గమ్మకు చీర - సారె సమర్పించిన సీఎం దంపతులు

**రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించా**

- కనకదుర్గ అమ్మ వారికి పట్టువస్త్రాల సమర్పించిన అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఆరవ రోజు ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.
- మూలానక్షత్రం కావడంతో సరస్వతీదేవి రూపంలో దర్శనమిస్తోన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే క్యూలైన్లలో బైరులు తీరారు.



ఆరవ రోజు ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూలానక్షత్రం కావడంతో సరస్వతీదేవి రూపంలో దర్శనమిస్తోన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే క్యూలైన్లలో బైరులు తీరారు. గంటగంటకూ భక్తుల రద్దీ పెరుగుతుండటంతో.. వేగంగా దర్శనాలు అయ్యేలా ఆలయ అధికారులు మిగతా 2లో

## మేం అడ్డుకుంటే నామినేషన్లు వేసేవారా



- శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం సమయంలో రాజుకున్న రాజకీయ వేడి ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది
- వైసీపీ, కూటమి ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ, తోపులాట చోటుచేసుకున్నాయి.

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ ఎన్నికల మిగతా 2లో

## 'చేతులెత్తి అభ్యర్థిస్తునా.. ఒక్క అవకాశం ఇవ్వండి'

- తెలంగాణ రాష్ట్రానికి సేవ చూసుకునే అవకాశం..
- జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల కోసం జనసేన ప్రచార రథం ప్రారంభం
- 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్'ను జెండా ఊపి ప్రారంభించిన పవన్ కల్యాణ్
- అభ్యర్థి గడల శ్రీనివాసరావు గెలుపునకు పలు సూచనలు
- యువత సమస్యలు తెలుసుకునే వేదికగా ఉండాలని పిలుపు
- తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య కారణాలు తెలంగాణ యువత బలిదానాలు, వారి పోరాటాలు అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పనెండేళ్లు అయితునప్పటికీ ఇంకా ఇక్కడ తీరని కోరికలు, తీరని ఆకాంక్షలు చాలా ఉనాయని జనసేన అధ్యక్షుడు, ఏపీడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారు.
- తెలంగాణ యువత ఆశించింది జనసేన సాధిస్తుందని అనారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల్లో ప్రచారానికి ఉపయోగించే "జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్" ప్రచారం రథంను పవన్ కల్యాణ్ ఇవాళ ప్రారంభించారు.

**తెలంగాణ ఓటర్లకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి**




తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య కారణాలు తెలంగాణ యువత బలిదానాలు, వారి పోరాటాలు అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పనెండేళ్లు అయితునప్పటికీ ఇంకా ఇక్కడ తీరని కోరికలు, తీరని ఆకాంక్షలు చాలా ఉనాయని జనసేన అధ్యక్షుడు, ఏపీడిప్యూటీ సీఎం మిగతా 2లో

## కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది



- నామినేషన్ల వేళ పుంగనూరులో టెన్షన్.. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య రాళ్ల దాడి
- అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ
- నామినేషన్ల ప్రక్రియలో ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో దాడులు

ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచే సత్తా లేక కూటమి నాయకులు తనపై హత్యాయత్నానికి దిగారని వైఎస్సార్ సీపీ పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## బంగ్లాదేశ్ తరహాలో భారత్‌లో పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయతం

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.ప్రజాస్వామ్యాని కాపాడుతునామనే పేరుతో రాజకీయ అస్థిరతను సృష్టించేందుకు ప్రయతిస్తునాయని విమర్శించారు. శుక్రవారం (అక్టోబర్ 16) ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.దేశ యువత శక్తిని అభివృద్ధి, నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొనారు. అయితే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు యువతను రాజకీయ ఘర్షణలకు ఉపయోగించుకుంటునాయని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున పరిణామాల తరహాలో భారత్‌లోనూ అధికార మార్పు కోసం ప్రయతిస్తునాయని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచేలా వ్యవహరించడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఇవనీ కాంగ్రెస్ లక్ష్యాలేనంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకునాయి.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఎనికల సంఘం, ప్రధాన ఎనికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున నిరసనలను రాజ్‌నాథ్ సింగ్ ప్రశించారు. ఈ అంశాలపై పోరాటం చేస్తునామని కాంగ్రెస్ చెబుతునప్పటికీ, అసలు లక్ష్యం అధికారాని చేజిక్కించుకోవడమేనని ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశాలను ప్రజలు గమనించాలని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయకూడదని అనారు. ఇవి రాజ్‌నాథ్ సింగ్ చేసిన రాజకీయ ఆరోపణలు కాగా, వాటిపై కాంగ్రెస్ వైఖరిని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.ప్రజాస్వామ్య హక్కుల పేరుతో అరాచకాని ప్రోత్సహించడం, రాజ్యాంగ సంస్థలను బలహీనపరచడం సమర్థనీయం కాదని రాజ్‌నాథ్ సింగ్ అనారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని రాహుల్ గాంధీకి సూచించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలని, రాజకీయ ప్రయోజనాల కోస దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించకూడదని పేర్కొనారు. ప్రజల తీర్పును గౌరవించాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు.కాంగ్రెస్ గత పాలనలో చోటుచేసుకున పరిణామాలను కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. 1975లో ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ, 1984లో సిక్కులపై జరిగిన హింస, 1990లో కరసేవకులకు సంబంధించిన ఘటనలను ఉదహరిస్తూ కాంగ్రెస్ వైఖరిని విమర్శించారు. "1975లో ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాని జైల్లో పెట్టారు. ఇప్పుడు రాహుల్ గాంధీ జేబులో రాజ్యాంగాని పెట్టుకుని అరాచకం సృష్టించేందుకు ప్రయతిస్తునారు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు వార్తా కథనాలు పేర్కొనాయి.ఎనికల సంఘం పనితీరు, కమిషనర్ల నియామకాలపై కాంగ్రెస్ గతంలో వ్యవహరించిన తీరును కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రశించారు. మాజీ ప్రధాన ఎనికల కమిషనర్ టీఎన్ శేషన్, ఎనికల కమిషనర్ నవీన్ చావ్లాకు సంబంధించిన గత వివాదాలను ప్రస్తావించారు. నవీన్ చావ్లా కాంగ్రెస్ నాయకులకు ఎనికల సంఘానికి సంబంధించిన రహస్య సమాచారాని చేరవేశారని టీఎన్ శేషన్ ఆరోపించినట్లు రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ చావ్లాకు అండగా నిలిచి, తర్వాత ఆయన ప్రధాన ఎనికల కమిషనర్ అయ్యే వరకు మద్దతు ఇచ్చిందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలతో ఎనికల సంఘం స్వతంత్రత, రాజకీయ పార్టీలకు దాని నియామకాలతో ఉన సంబంధాలపై మరోసారి చర్చ మొదలైంది.

## వారికి మీరైనా వివరించండి...! లేదా నను చెప్పమంటారా...!"

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతునాయి. విదేశాంగ మంత్రిని ఉద్దేశించి ఆయన పరోక్షంగా 'రూబియో సిబ్బంది' అని సంబోధించడంపై విమర్శలు వెల్లువెత్తుతునాయి.వచ్చే వారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్‌లో పర్యటించనునారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన రిలయన్స్ యూనిట్‌ను సందర్శించనునారు. అనంతరం ముంబైలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉనతాధికారులతో సమావేశమవుతారు. ఈ భేటీలలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రూబియో తన సిబ్బందిని ముంబైకి రమ్మని ఆదేశించారు. మోదీ గారూ... విదేశాంగ మంత్రిత్వ శాఖలో మీ అధికారులు ఏం జరుగుతుందో తెలియక గందరగోళంలో ఉనారు. వారికి మీరైనా వివరించండి...! లేదా నను చెప్పమంటారా...!" అని తన పోస్టులో పేర్కొనారు.రాహుల్ గాంధీ తన పోస్టులో ఎక్కడా జైశంకర్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, "రూబియో తన సిబ్బందిని రమ్మనారు" అని అనడం ద్వారా పరోక్షంగా విదేశాంగ మంత్రిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తునారు. ఒక దేశ విదేశాంగ మంత్రిని, మరో దేశ విదేశాంగ మంత్రికి చెందిన 'సిబ్బంది' గా అభివర్ణించడం అనుచితమని, ఇది దౌత్యపరమైన హోదాను కించపరచడమేనని విమర్శలు వస్తునాయి.

## 'ప్రతి రక్తదాతా.. జీవదాతే'.. పేదల జీవితాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భరోసా

ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తలసేమియా కేర్ సెంటర్, ఆధునిక రక్తనిధి కేంద్రాని (బ్లడ్ బ్యాంక్) ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రాని విజయవాడ నగర ప్రజలకు అంకితం చేస్తునట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, విజయవాడలో ఏర్పాటు చేసిన ఈ భవనం కేవలం కట్టడం కాదని, పేద రోగుల జీవితాలకు వారధి అని అభివర్ణించారు. ఇది ప్రజల సేవ, నమ్మకం, భరోసాకు చిరునామాగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా ఉన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు ప్రజలంటే అపారమైన ప్రేమ అని, వారి కోసం పనిచేయడమే జీవితంగా భావించేవారని గుర్తు చేసుకునారు. సమాజంలో చివరి వ్యక్తికి సైతం మెరుగైన జీవనం అందాలన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ట్రస్ట్‌ను స్థాపించారని వివరించారు.గత 29 ఏళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, జీవనోపాధి, స్వచ్ఛమైన తాగునీరు వంటి అనేక రంగాల్లో సేవలందిస్తోందని భువనేశ్వరి తెలిపారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వామిని కావడం తన అదృష్టమని అనారు. ఇది ఏ ఒక్కరికో పరిమితమైన సంస్థ కాదని, సేవ చేయాలనే తపన ఉన ప్రతి ఒక్కరిదని పేర్కొనారు. ప్రజల నమ్మకంతో నిర్మించిన ఈ సేవా యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సంజీవని మొబైల్ క్లినిక్స్, ఎన్టీఆర్ ఆరోగ్య రథాల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని మారుమూల, గిరిజన ప్రాంతాల ప్రజల వద్దకే వెళ్లి ఉచితంగా వైద్యం, మందులు అందిస్తునట్లు వివరించారు. ఎన్టీఆర్ సుజల కార్యక్రమం ద్వారా పలు ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి సురక్షిత తాగునీరు అందిస్తునామని చెప్పారు.మహిళా సాధికారతకు ట్రస్ట్ పెద్దపీట వేస్తోందని భువనేశ్వరి అనారు. మహిళలకు కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం నింపి కుటుంబానికి అండగా నిలబడేలా ప్రోత్సహిస్తునామని తెలిపారు.

## రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తునారా?

జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమని రాహుల్ గాంధీ అంటునారని, ఆయన దాదాగిరి చేస్తునారా? అని ప్రశించారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లారాడారు.జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరును కూడా రాజకీయాల్లోకి లాగుతునారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. అజిత్ దోవల్ పేరు చెబితే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడతాయని వ్యాఖ్యానించారు. దేశ యువత హృదయాల్లో అజిత్ దోవల్ ప్రత్యేక స్థానం సంపాదించుకునారని పేర్కొనారు. ఈ దేశంలో ఓట్ చోరీ జరగలేదని, చోరీకి పాల్పడేవారికి ప్రజలు ఓట్లు వేయడం లేదని అనారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ అనేక రాష్ట్రాల్లో విజయం సాధించిందని గుర్తుచేశారు.

## మేం అడ్డుకుంటే నామినేషన్లు వేసేవారా

నామినేషన్ల పర్వం సమయంలో రాజుకున్న రాజకీయ వేడి ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది. వైసీపీ, కూటమి ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ, తోపులాట చోటుచేసుకున్నాయి. పరిస్థితి చేయి దాటడంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. శాంతిభద్రతలను అదుపులోకి తీసుకువచ్చేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు.ఈ ఉద్రిక్తతల వెనుక వైసీపీ నాయకులదే ప్రధాన పాత్ర ఉందని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కావాలనే వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించి, తమ నామినేషన్ పత్రాలను చించేశారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము కనుక మనసుపెట్టి అడ్డుకోవాలనుకుంటే అసలు వైసీపీ నేతలు నామినేషన్లే వేసేవారు కాదని స్పష్టం చేశారు. ఇటువంటి అరాచక చర్యల వల్లే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరించారనే విషయాన్ని వైసీపీ నేతలు గ్రహించాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు.రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సత్యకుమార్ తేల్చిచెప్పారు. తాము ఎంత సంయమనం పాటిస్తున్నప్పటికీ, కావాలనే ప్రతిపక్షాలు మళ్లీ మళ్లీ రెచ్చగొట్టాలని చూస్తే మాత్రం చట్టపరంగా తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు తావులేదని, ఎవరైనా హద్దు మీరి వ్యవహరిస్తే సహించేది లేదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు

## కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది

దాడులు, బెదిరింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఎన్నికలు జరిపాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అడ్డుకోవడమే లక్ష్యంగా గత మూడు, నాలుగు రోజులుగా బయట ప్రాంతాల నుంచి రౌడీలు, గూండాల ముఠాలను తీసుకొచ్చి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కున్నూరులో చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చగా నిలుస్తున్నాయని వ్యాఖ్యానించారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్లిన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కర్రలు, రాళ్లతో దాడులు చేశారని మిథున్‌రెడ్డి తెలిపారు. చైర్మన్ అభ్యర్థిని నామినేషన్ వేయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో తనపై హత్యాయత్నం చేశారని వెల్లడించారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారని, పలు వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలవనీయకుండా భయపెట్టే ప్రయత్నాలు సాగనివ్వబోమని ఇకపై హెచ్చరించారు.కున్నూరు ప్రాంతంలో సాధారణంగా ప్రశాంత వాతావరణం ఉంటుంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో బయట ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వ్యక్తులను సమీకరించి గొడవలు సృష్టిస్తున్నారు. సుమారు 50 మంది వరకు బయట రాష్ట్రాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి దాడులకు పాల్పడ్డారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ల ప్రోద్బలంతోనే బయట ప్రాంతాల నుంచి వ్యక్తులను సమీకరించి దాడులకు ప్రణాళిక రచించారు.

# తయారీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయండి

హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో పారిశ్రామిక రంగానికి మరో భారీ ఊరట లభించింది. ప్రముఖ ప్రముఖ గ్లోబల్ ఆటోమొబైల్ దిగ్గజం 'హుండాయ్ మోటార్స్' రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డితో హుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ పరిధిలో రూ. 8,528 కోట్లు పెట్టుబడితో తమ అంతర్జాతీయ స్థాయి రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు హుందాయ్ ప్రతినిధులు సీఎంకు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని యువతకు సుమారు 4,276 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. అత్యంత ఆధునిక ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ ప్రొడక్షన్ లైన్, ప్రొటోటైపింగ్ ప్లాట్‌ఫామ్‌లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నట్లు స్పష్టం చేశారు.హుందాయ్ ప్రతినిధుల విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రానికి కావలసిన అనుమతులను వేగవంతంగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే సమయంలో తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని సీఎం వివరించారు. కేవలం పరిశోధనా కేంద్రానికే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో హుందాయ్ కార్ల తయారీ కేంద్రాన్ని కూడా తెలంగాణలోనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యానికి రేవంత్ రెడ్డి ప్రతిపాదన చేశారు.ఐక్యరాజ్యసమితి 100 దేశాల్లో ఎల్ నినో ప్రభావం ఉంటుందని ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తీవ్ర నీటి ఎద్దడి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఐరాస హెచ్చరిస్తోందని తెలిపారు. శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు పలు సూచనలు చేస్తున్నారని వివరించారు. నీటి, విద్యుత్ సమస్యలను ప్రజలు ఎదుర్కోబోతున్నారని తెలిపారు హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో గురువారం రాత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "ఒక సీజన్ పంటను వాయిదా వేసుకోవాలి. కేంద్రానికి నివేదికలు పంపి సాయం అడుగుతాం. విద్యుత్‌తో పాటు నీటి అవసరాలు పెరుగుతున్నాయి. సాగు, తాగునీరు ఇవ్వలేని పరిస్థితులు. రాబోయే 10 నెలలు రాష్ట్రానికి అత్యంత కీలకం. ప్రజలను భాగస్వాములను చేస్తూ సమస్యలను అధిగమించాల్సి ఉంది. కొవిడ్‌తో ప్రపంచమే ?స్తంభించింది... ఇప్పుడు అలాంటి పరిస్థితే మళ??లీ రాబోతుంది. 1950 తర్వాత చాలా సందర్భాల్లో ఎల్ నినో రూపంలో కరువు వచ్చింది. ఇప్పుడు సూపర్ ఎల్ నినో వచ్చింది. దీన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రభుత్వం దీర్ఘకాలిక కార్యాచరణ సిద్ధం చేసింది. ప్రతి ఒక్కరూ కార్యాచరణలో భాగం కావాలి. రైతులపై ఎల్ నినో తీవ్ర ప్రభావం పడింది. వర్షాలు తక్కువ పడడం వల్ల తీవ్ర విద్యుత్ సమస్య ఏర్పడుతుంది. ఇది పరిశ్రమలపై కూడా పడింది. వేసవి కాలం నుంచే ఎల్ నినోపై రైతులకు అవగాహన కల్పించాం. గత మూడు సంవత్సరాలలో అక్టోబర్‌లో 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండేది. కానీ ఈ సంవత్సరం 20 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. ఎండాకాలం అక్టోబర్ నెలలోనే వచ్చింది. నీటి, విద్యుత్ సమస్యలను ప్రజలు ఎదుర్కోబోతున్నారు" అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు.

# 'చేతులెత్తి అభ్యర్థిస్తునా.. ఒక్క అవకాశం ఇవ్వండి'

పవన్ కల్యాణ్ అనారు. తెలంగాణ యువత ఆశించింది జనసేన సాధిస్తుందని అనారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల్లో ప్రచారానికి ఉపయోగించే "జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్" ప్రచారం రథంను పవన్ కళ్యాణ్ ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావును గెలిపించాలని పట్టభద్రులను కోరారు. తానెప్పుడూ ప్రజల పక్షానే నిలబడ్డానని, తెలంగాణలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని మొట్టమొదటి సారిగా చేతులెత్తి అడుగుతునానని అనారు.జనసేన పార్టీని తెలంగాణలోనే స్థాపించినట్లు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ద్వారా మొట్టమొదటి సారి తెలంగాణ రాష్ట్రానికి సేవ చూసుకునే అవకాశం, అదృష్టం లభిస్తోందని అనారు. గడల శ్రీనివాసరావుకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కొత్త తరం యువత భవిష్యత్తు కోసం, వారి యొక్క రాజకీయ ఆకాంక్షల కోసం డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రచార రథం ద్వారా ప్రజల్లోకి వస్తునట్లు చెప్పారు.120 రోజుల పాటు ప్రచార రథం ద్వారా ప్రజల్లో తిరుగుతారని, మన తెలంగాణ కోసం ప్రతి ఒక్క పట్టభద్రులు ఈ ప్రచార రథం ఆవశ్యకతను గుర్తించాలని, ప్రచార రథంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల కుర్చీలో కూర్చుని, మీ యొక్క సమస్యలు, ఆలోచనలను పంచుకుని, ఆకాంక్షలను, ఆశయాలను తెలియజేసి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో ఒక లక్ష రూపాయలు కూడా చేతిలో లేకుండా బోర్ వెల్ వేయించిన సందర్భంలో ఆ రోజు ఏర్పడిన ఆకాంక్ష ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 వేల కోట్ల రూపాయలతో జల్ జీవన్ ధార పథకం చేపట్టే స్థాయికి వెళ్ళిందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల ప్రచారానికి జనసేన సిద్ధమైంది. ఈ ఎనికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' ప్రచార రథాని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుక్రవారం హైదరాబాదులో ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా బరిలో ఉన డాక్టర్ గడల శ్రీనివాసరావుకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రచారానికి సంబంధించి ఆయనకు పలు సూచనలు చేశారు.ఈ 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' కేవలం ఎనికల ప్రచార వాహనంగానే పరిమితం కాకూడదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. యువత ఎదుర్కొంటున సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేసే ఒక ప్రజాసేవా వేదికగా ఇది కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాదులోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో లక్ష మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, మరో ఐదు లక్షల మందిని ఆ దిశగా తీర్చిదిద్దు తామని ప్రకటించారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా–2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల వేళ జాతీయ సరస్ మేళా నిర్వహించడం విజయవాడకు మరింత శోభ తెచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం ప్రారంభించిన ఆమె.. ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించారని కొనియాడారు. సంకల్ప బలం, ధైర్యం ఉంటే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె నిరూపించారని తెలిపారు. జాతీయ సరస్ మేళాలో 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని సీఎం తెలిపారు. ఇది కేవలం 14 రోజులపాటు జరిగే ప్రదర్శన కాదని, గ్రామీణ మహిళల ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆదాయాన్ని పెంచడం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల మహిళలు తమ అనుభవాలను పంచుకోవడంతోపాటు విజయగాథలను తెలుసుకోవాలని, కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు, 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సంఘాల ద్వారా రూ.69 వేల కోట్ల టర్నోవర్ నమోదవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు 3.5 కోట్ల మందికి చేరుతున్నాయని వివరించారు. గతంలో వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు సంపద సృష్టించే దిశగా అడుగులు వేశారని గుర్తుచేశారు. నిన్నటి వరకు పొదుపు సంఘాలుగా ఉన్న ఎస్ హెచ్ జీలు నేడు వ్యాపార సంస్థలుగా ఎదుగుతున్నాయని.. భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాలని సీఎం ఆకాంక్షించారు. మహిళలు ఉద్యోగాలు కోరుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఈ–కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా స్వయం ఏపీ పేరుతో మార్కెటింగ్ చేస్తామని తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ మార్కెట్ల నుంచి ప్రపంచ మార్కెట్ల వరకు మహిళల ఉత్పత్తులు చేరేలా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించు కున్నప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని స్పష్టం చేశారు.

## మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ.. ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది

నాయకులను అడ్డుకుంటునారని మండిపడ్డారు. రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని, చంద్రబాబుకు హింస కొత్తేమీ కాదని జగన్ విమర్శించారు. పార్టీ లోక్‌సభాపక్ష నేతకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితి నెలకొందనారు. ఓటమి భయంతోనే అధికార కూటమి దాడులకు దిగుతోందని, స్వేచ్ఛగా ఎనికలు జరిపే ఉద్దేశం వారికి లేదని ఆరోపించారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలోనే ఎనికలు సజావుగా సాధ్యమవుతాయని జగన్ స్పష్టం చేశారు. మరోవైపు, మిథున్ రెడ్డితో జగన్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.పుంగనూరులో మిథున్ రెడ్డి కాన్వాయ్‌ను టీడీపీ కార్యకర్తలు అడ్డుకుని రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారని వైసీపీ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయని, మిథున్ రెడ్డి భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు వైసీపీ వర్గాలు ఆరోపించాయి. అనంతరం అధికారులు ఆయను నామినేషన్ కేంద్రంలోని ఒక ప్రత్యేక గదికి తరలించారు. ఈ దాడి సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని వైసీపీ ఆరోపించింది.పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డిపై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికలు సజావుగా జరపాలన్న ఉద్దేశం చంద్రబాబుకి ఏమాత్రం లేదన్న ఆయన.. తీవ్ర ప్రజా వ్యతిరేకత నడుమ ఓడిపోతారనే తెలిసే దాడులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. పుంగనూరుతో పాటు రాయచోటిలో ఇవాళ జరిగిన టీడీపీ రాక్షస క్రీడ గురించి ఆయన పార్టీ వర్గాల నుంచి ఆరా తీశారు."హింసా రాజకీయాలు చంద్రబాబుకి కొత్త కాదు. రాష్ట్రాన్ని జంగిల్‌రాజ్‌గా మార్చారు. ఒక ఎంపీ.. అందునా ఓ పార్టీ లోక్‌సభ పక్ష నేతకే భద్రతా లేకుండా పోయిన పరిస్థితులు చూస్తున్నాం. రెండున్నరేళ్ల కూటమి పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. అందుకే అరాచకాలకు, దాడులకు పాల్పడుతున్నారు. పోలీసులను వాడుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. అక్రమాలు చేస్తున్నారు" అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు."దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. కూటమి అన్యాయాలను సమర్థవంతంగా ఎదుర్కొంటాం. న్యాయ, చట్టపరంగా పోరాడతాం. ధైర్యం సహనంతో ఎన్నికలను ఎదుర్కొంటాం. రాష్ట్రంలో పరిస్థితుల్ని కోర్టులకు తెలియజేస్తాం. కేంద్ర బలగాలతోనే ఎన్నికలు సజావుగా సాగుతాయి. ఇదే విషయం కోర్టు ముందు ఉంచుతాం. ప్రజలకు మంచి చేసిన చరిత్ర మాది. హింసతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న చరిత్ర చంద్రబాబుది" అని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడ్డ ఎంపీ మిథున్‌రెడ్డిని ఫోన్‌లో వైఎస్ జగన్ పరామర్శించారు. జరిగిందంతా అడిగి తెలుసుకున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల వేళ శుక్రవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకోవడం, మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై దాడి చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలతో పుంగనూరులో ఉద్రిక్తత నెలకొంది.పుంగనూరు మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి వెంట ఉన్న పార్టీ నాయకులను టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. అనంతరం రాళ్లు, కర్రలతో దాడికి దిగడంతో పలువురు గాయపడ్డారు. ఈ దాడిలో మిథున్‌రెడ్డికి, ఆయన గన్‌మెన్లకు కూడా గాయాలయ్యాయి.దాడిలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. కొన్ని వాహనాలకు నిప్పంటించిన దృశ్యాలు కూడా వెలుగులోకి వచ్చాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అధికారులు మిథున్‌రెడ్డిని నామినేషన్ కేంద్రంలోని ప్రత్యేక గదికి తరలించారు. అయితే నామినేషన్లు స్వీకరించేంత వరకు అక్కడి నుంచి కదలనని ఆయన భీష్మించుకుని కూర్చున్నారు.

## 6వ రోజు దసరా ఉత్సవాలు.. దుర్గమ్మకు చీర - సారె సమర్పించిన సీఎం దంపతులు

చర్యలు తీసుకున్నారు. కాగా.. మూలానక్షత్రం సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటున్న క్రమంలో వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు.

దుర్గమ్మకు చీర–సారె

సీఎం చంద్రబాబు నాయుడు.. సతీసమేతంగా దుర్గమ్మ ఆలయానికి విచ్చేశారు. సీఎం దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు – భువనేశ్వరి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వారికి ఆశీర్వచనం చేసి.. అమ్మవారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.రాష్ట్ర ప్రజలందరికీ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు.ప్రభుత్వం తరపున అమ్మవారికి కుటుంబ సమేతంగా చీర, సారె సమర్పించాను. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నాను. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ బోర్డ్, అధికారులు సమర్థవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 6 రోజుల్లో 8 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. చినారుల నుంచి పెద్దలు వరకూ అందరూ భక్తితో వచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటునారు. విజయవాడ ఉత్సవ్ 2.0, జాతీయ సరస్ మేళా రెండూ ఇక్కడే జరుగుతునాయి. దేశంలో ప్రముఖంగా జరుపుకునే ఉత్సవాల్లో విజయవాడ దసరా ఉత్సవ్ ఉండటం శుభ పరిణామం.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించా. పేదరిక నిర్మూలన జరిగి మెరుగనైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకునాను. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీ ఉండాలని ప్రార్థిస్తునాఆలయ మర్యాదలతో ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం.ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరివేష్టం అలంకరించిన స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ. పట్టువస్త్రాలు, సారెతో సతీసమేతంగా ఆలయంలోకి వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు.సీఎం పట్టు వస్త్రాల సమర్పణ సమయంలోనూ కొనసాగిన సామాన్య భక్తుల దర్శనాలు.ముఖ మండపం వరుస మినహా ఇతర 4 క్యూలైన్లల్లోనూ యధాతథంగా కొనసాగుతున్న దర్శనాలుపండితుల వేద మంత్రాల నడుమ అమ్మవారి అంతరాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం చంద్రబాబు దంపతులు.ఆశీర్వచన మండపంలో వేదాశీస్సులను అందజేసిన అర్చకులుఅమ్మవారి శేషావస్త్రాలు అందించిన ఈవో శీనానాయక్అవకాశం లభించిందన్నారు. దుర్గాదేవి ఉత్సవాల నేపథ్యంలో పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో భాగంగా 'లఖ్‌పతి దీదీ' మేళాను నిర్వహించడం ఒక విశేషమైన కలయికగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి అంటే గ్రామాల వికాసమని చెప్పుకొచ్చారు. మహిళల స్టాల్లను సందర్శించే అవకాశం దక్కిందని.. వారి ఉత్సాహం, వారి ముఖాల్లోని చిరునవ్వు చూస్తుంటే మహిళలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని స్పష్టమవుతోందన్నారు. ఒకప్పుడు మహిళలు వెనుకబడి ఉండేవారని.. కేవలం కుటుంబ సంరక్షణకే పరిమితమై, ఆర్థికంగా చిన్న చిన్న అవసరాల కోసం కూడా ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ నేడు మహిళలు సంపూర్ణంగా స్వయం సమృద్ధి సాధించారన్నారు. మహిళలు కేవలం స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, ఇతరులకు కూడా ఆసరాగా నిలుస్తున్నారని ముర్ము తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన, మహిళల సంకల్పం దేశంలోని ముఖ్యమంత్రులందరి ఉమ్మడి కృషి ఫలితంగా మహిళా సాధికారత ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. 2047 కంటే ముందే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ కేంద్రంగా ఫేక్ డిఫెన్స్ కంపెనీలు

కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తునది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండి పడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొనారు. కనెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అనారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉనప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని కేటీఆర్ ఆరోపించారు. నీటి లభ్యతపై ముందుగానే అంచనాలు వేసి, సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందని అనారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించుకెళ్లిందని కేటీఆర్ పేర్కొనారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సొరంగం ద్వారా కృష్ణా జలాలను వినియోగించుకుందని, కుప్పం ప్రాంతానికి కూడా నీటిని అందించిందని అనారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రత పెరుగుతున నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిల్వలు, సాగు, తాగునీటి అవసరాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యల సారాంశం. అయితే, నీటి విడుదలకు సంబంధించిన గణాంకాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చేసిన ఆరోపణలు కేటీఆర్ వెల్లడించినవే.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాద్ ఫేక్ ఏరోస్పేస్, డిఫెన్స్ షెల్ కంపెనీలకు అడ్డాగా మారుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ... కాంగ్రెస్ నాయకుల కుటుంబాలతో సంబంధం ఉన మూడు కంపెనీల పేర్లను ప్రస్తావించారు.

# ఎన్నికల కోడ్‌తో రిలే నిరాహార దీక్షలు తాత్కాలిక వాయిదా




## - కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాటం ఆగదు.



**దేవనకొండ, అక్టోబర్ 16 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గత పది రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వామపక్ష నాయకులు బి. వీరశేఖర్, ఎం. నరసారావు తెలిపారు. దీక్షల పదో రోజు సీపీఎం నాయకుడు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మండలంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ కరువు మండలంగా ప్రకటించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం, అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టినా పంటలు సరిగా ఎదగక, కనీస దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని, ముఖ్యంగా మండలం లోని అన్ని గ్రామాల్లో కరువు ప్రభావం తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. మండలంలో ఉపాధి అవకాశాలు లేక చిన్న, సన్నకారు రైతులు, కూలీలు కుటుంబాలతో సహా ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. ఖరీఫ్ పంటల కాలం ముగుస్తున్న నేపథ్యంలోనైనా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి దేవనకొండను కరువు మండలంగా ప్రకటించాలని, రైతులకు నష్టపరిహారం, కరువు సహాయక చర్యలు అందించాలని కోరారు. దేవనకొండ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి ఓబులేసును వివిధ పార్టీల నాయకులు, రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు కలిసి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం అందించారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ, ఎన్నికల నియమావళి అమలుకు ముందు ప్రభుత్వం 15 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని, ఎన్నికల అనంతరం క్షేత్రస్థాయి బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల నుంచి మరింత సమాచారం సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపినట్లు నాయకులు వెల్లడించారు. ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని ఆర్డీవో వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. పదో రోజు దీక్షలో జిల్లెడు బుడకల గ్రామానికి చెందిన రైతులు పెద్దరాజు, బోయ రవికుమార్, గొల్ల సత్యనారాయణ, మాధవరావు, కృపాకర్‌తో పాటు వామపక్ష నాయకులు నరసారావు, యూసుఫ్ భాష, కృష్ణ, గాజుల శ్రీనివాసులు, భాస్కర్ పాల్గొన్నారు. దీక్షల ముగింపు సందర్భంగా సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు, రైతులు, పాత్రికేయులు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు, సామాజిక, రాజకీయ పార్టీలకు, పాత్రికేయులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో దీక్షలు తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, దేవనకొండ మండలాన్ని కరువుగా ప్రకటించే వరకు రైతుల సహకారంతో వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల మద్దతుతో భవిష్యత్తులోనూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# కావలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎస్సీ అభ్యర్థికి అవకాశం కల్పించాలి

## రాజకీయ పార్టీలు స్పందించకుంటే స్వతంత్రంగా బరిలోకి దిగుతాం




**కావలి:(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ వర్గాలకు మెజారిటీ స్థానాలు కేటాయించాలని బీసీ ఐక్య వేదిక కావలి నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది బెజవాడ అభిసాగర్ ప్రజాపతి,బీసీ ఐక్యత భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ డిమాండ్ చేశారు. బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ పార్టీలు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే, ఆయా వర్గాల నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, ఓపెన్ కేటగిరీలోనూ బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ వర్గాలకు తగిన అవకాశాలు కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. రానున్న కావలి మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ పదవిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికార తెలుగుదేశం పార్టీతో పాటు వైఎస్సార్‌సీపీ కూడా బీసీలపై కపట ప్రేమను ప్రదర్శించడం మానుకోవాలని వారు విమర్శించారు. బీసీల జనాభా దామాషా ప్రకారం రాజకీయ పదవులు ఎన్నికల అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు తమ డిమాండ్లపై స్పందించకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేపట్టేందుకు బీసీ సమాజం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లా నుంచి అన్ని రాజకీయ పార్టీలు ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే స్థానాలను బీసీలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు గుంజి నరేష్ వడియరాజ్, న్యాయవాది వట్టికాల రామ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపురంలో వైభవంగా సరస్వతీదేవి కుంకుమ పూజ

**విజయదశమి వేళ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ.. భక్తిశ్రద్ధలతో పూజలు**




**కాకినాడ (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** శ్రీరాంపురం: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామంలో శుక్రవారం సరస్వతీదేవికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజ నిర్వహించారు. అమ్మవారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారికి పూజలు సమర్పించారు. విద్య, జ్ఞానం, వివేకానికి ప్రతీకగా భావించే సరస్వతీదేవిని విజయదశమి రోజున ఆరాధించడం విశేషమని భక్తులు పేర్కొన్నారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# దసరా ఉత్సవాల భక్తులకు ప్రథమ చికిత్స శిబిరం




**విజయవాడ.(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** దసరా ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ప్రథమ చికిత్స శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బి సి రాయ్ ప్రథమ చికిత్స ప్రదాతల సంఘం, ఎన్టీఆర్ జిల్లా విభాగం ఈరోజు విజయవాడ పడమట శ్రీ దత్త సచ్చిదానంద ఆశ్రమంలో శిబిరం ఏర్పాటు చేసి, భక్తులకు సేవలు అందించినారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మాకాల సత్యనారాయణ నాయకత్వంలోని బృందం సేవలు అందించి తదుపరి చికిత్సలకు, సూచనలు చేయటం మరియు వారికి మోడీ హెల్త్ కేర్ స్టిక్స్ అందించినారు. ఈ బృందంలో పాల్గొన్న వాలంటీర్స్ ని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మాకాల సత్యనారాయణ, డాక్టర్ బి సి రాయ్ ప్రథమ చికిత్స ప్రభాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇమామ్ సాహెబ్ మరియు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి ఏల్ వెంకట్రావు అభినందించినారు. ఫస్ట్ ఎయిడ్ బృందాన్ని శ్రీ దత్త ఆశ్రమం ఆర్గనైజర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. దసరా ఉత్సవాలలో పాల్గొనే భక్తులు ప్రథమ చికిత్సలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# కొడవలి పంచాయతీ పీఠం బీసీలకు

## సర్పంచి పదవిపై ఆశావహుల దృష్టి..
## ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నాహాలు




**కాకినాడ (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 : కొడవలి, అక్టోబరు 16:** గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామపంచాయతీ సర్పంచి పదవికి బీసీ రిజర్వేషన్ ఖరారైన నేపథ్యంలో గ్రామంలో రాజకీయ సందడి నెలకొంది. రిజర్వేషన్ ప్రకటనతో సర్పంచి పదవిని ఆశిస్తున్న నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఆశావహులు పోటీపై దృష్టి సారించగా, తాజా రిజర్వేషన్‌తో బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు అవకాశం లభించనుంది. గ్రామంలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుతో బరిలోకి దిగాలని కొందరు భావిస్తుండగా, మరికొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో తమకున్న పరిచయాలు, ప్రజలతో సంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహన ఆధారంగా విజయావకాశాలను అంచనా వేసుకుంటున్నారు.

**అభివృద్ధే ప్రధాన ఎజెండా కావాలి**

గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, మురుగునీటి కాలువలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుకుంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాభి వృద్ధికి కృషి చేసే నాయకత్వం కావాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత పోటీపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ నేపథ్యంలో కొడవలి పంచాయతీ ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి.

# సరస్వతీ దేవి అలంకారంలో శ్రీ మానసా దేవి అమ్మవారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశేష అలంకరణ




**కావలి:(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** ఉదయగిరి నియోజక వర్గంలోని వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని సరస్వతీ దేవి అలంకారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ అమ్మవారి అనుగ్రహం కలగాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్ పతనానికి రాహుల్ గాంధీ నాయకత్వమే కారణమా.




**విజయవాడ:(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** కాంగ్రెస్ పార్టీ వరుస ఎన్నికల పరాజయాలు, నాయకత్వ వైఫల్యాలు రాజకీయంగా ఆ పార్టీ భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషణ పేర్కొంది. ఎన్నికల్లో ఓటములకు దారితీసిన వ్యూహాత్మక లోపాలను అంగీకరించి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన కాంగ్రెస్ నాయకత్వం, అందుకు బదులుగా ఇతరులపై ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ ఎన్నికల పరాజయాలను ఎదుర్కొంటుండగా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాలతో బీజేపీ తన రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించుకుందని పేర్కొంది. గుజరాత్ నుంచి బెంగాల్ వరకు, త్రిపుర నుంచి రాజస్థాన్ వరకు కాంగ్రెస్ ప్రభావం తగ్గిందని విశ్లేషించింది. ఎన్నికల పతనం 2024 తర్వాత ప్రారంభమైన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ముందే మొదలైందని, అయినప్పటికీ రాహుల్ గాంధీ ఆ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారని పేర్కొంది. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ తన పూర్వ వైభవాన్ని తిరిగి సాధించేందుకు దీర్ఘకాలంగా ప్రయత్నిస్తోందని తెలిపింది. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ భారీ మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని అమిత్ షా అంచనా వేసిన నేపథ్యంలో, బీజేపీ బలానికి మోదీ నాయకత్వం, దీర్ఘకాలిక రాజకీయ దార్శనికత, సంస్థాగత సామర్థ్యమే ప్రధాన కారణాలని విశ్లేషణ పేర్కొంది. ఎన్నికల పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకోవడం ప్రతి రాజకీయ పార్టీకి అవసరమని స్పష్టం చేసింది.

# రైతులను త్యాగాలు కోరడమా?: ప్రభుత్వంపై కవిత విమర్శ

ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో రాబోయే నీటి కొరతను ఎదుర్కోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడిందని ఆమె ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎల్ నినో ప్రభావంపై నిపుణులు ఏడాది ప్రారంభంలోనే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని అనారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరవు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు సమర్పించాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు రైతులను త్యాగాలు చేయాలని కోరడం దారుణమని ఆమె విమర్శించారు.

# నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ న్యాయవాది. టి వెంకటేశం. (జేమ్స్).





(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 : నంద్యాల. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె సివిల్ కోర్టు నందు 100 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారిగా దళిత న్యాయవాది అధ్యక్షుడిగా కావటం పట్ల సంఘాలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షుడుగా ఎన్నికైన టి వెంకటేశం న్యాయం న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ నూతన కోర్టు బిల్డింగ్ సబ్ కోర్టు సాధన కొరకు న్యాయవాదులందరి సహకారం తీసుకొని స్థానిక మంత్రి గారి సహకారం తీసుకుని వేగంగా పనులు పూర్తి చేయుటకు కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

# బరిలో ఉంటా, పోటీ చేసి విజయం సాధిస్తా.



**(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 : కోసిగి:** కోసిగి మేజర్ సర్పంచ్ పదవిపై రోజు రోజుకి ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది. చింతలగేని అలియాస్ కనేకల్ నర్సిరెడ్డి ఉన్నత చదువులు బి ఏ బి పి ఈ డి చదివారు. కోసిగి ప్రజలతో పాటు మండల స్థాయిలో కూడా తన కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. 2019 అప్పటి తెలుగుదేశ పార్టీ ఇంచార్జ్ ప్యాలకుర్తి తిక్క రెడ్డి ఆధ్వర్యంలో మంత్రాలయం, కోసిగి లలో అనేక అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేక ధర్నాలు నిర్వహించి పార్టీలో తనకంటూ ఒక సముచిత స్థానం ఏర్పరుచుకున్నాడు. కుటుంబ పరంగా బందు వర్గాలపరంగా పెద్ద అనుచర వర్గమే కొనసాగిస్తున్నాడు. 2024 తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తర్వాత గణేకల్ నర్సిరెడ్డిని ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి గుర్తించి అనతి కాలంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించారు. ప్రజలకు ఇంకా మంచి చేయాలని ఉద్దేశంతో కోసిగి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నిలిచి విజయం సాధించి తెలుగుదేశం పార్టీకి రాఘవేంద్ర రెడ్డికి కానుకగా ఇస్తానన్నాడు. చదువుకున్న యువకులు రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో చాలామంది ఉన్నారని అలాంటి వారు రాజకీయాలలో రావాలని తాను కోరుకుంటున్నాను అన్నారు.

# 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా డి నజీర్ అహ్మద్ నామినేషన్



**ఎమ్మిగనూరు (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహ్మద్ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థి నామినేషన్ పత్రాలను సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,9వ వార్డులో ప్రజల మద్దతుతో విజయం సాధించి ఆ విజయాన్ని పార్టీకి బహుమతిగా అందిస్తానని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన బిజెపి నాయకులు




**కావలి(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి లోనై తమ వెంట నడుస్తున్నటువంటి ప్రజలకు ఎటువంటి మేలు చేయలేక కూటమిలో ఇమడలేక పోవడంతో తాజాగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతుండడంతో కావలి నియోజక వర్గంలోని బోగోలు మండలం బిజెపి జనరల్ సెక్రటరీ అయిన ఇర్ల వెంకటరమణయ్య,ఇర్ల చిన్న అంకయ్య శుక్రవారం కావలి నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కండువాలు కప్పుకుని ఆయన సమక్షంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో వైయస్సార్సీపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు తమ యొక్క అభిప్రాయాలను తెలియజేసి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంట నడిచి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.

# దేవరపల్లి వంశీకృష్ణారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**కావలి:(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 16 :** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన దేవరపల్లి వంశీకృష్ణారెడ్డి చిత్రపటానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నివాళులర్పించారు. వంశీకృష్ణారెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే శుక్రవారం కావలి పట్టణంలోని వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన గాఢ సానుభూతిని తెలియజేస్తూ వంశీకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణంలో రింగ్ ఆఫ్ ఫైర్ అంటే ఏమిటి?

## భారతీయులు ఈ అరుదైన దృశ్యాన్ని చూడగలరా.. తెలుసుకోండి



భూమి, సూర్యుని మధ్య చంద్రుడు వెళ్ళినప్పుడు సూర్య గ్రహణం ఏర్పడుతుంది. ఈ సమయంలో సూర్యుడు పూర్తిగా కానీ పాక్షికంగా కానీ భూమికి కనిపించదు. ఈ ఖగోళ ఘటనను సూర్యగ్రహణం అని అంటారు. ఈ ఏడాది(2024) రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఈ ఏడాదికి ఇదే చివరి సూర్యగ్రహణం కూడా. సూర్యగ్రహణం ఏర్పడినప్పుడల్లా ఆకాశంలో కొన్ని అరుదైన దృశ్యాలు కనిపిస్తూనే ఉంటాయి. వీటిలో రింగ్ ఆఫ్ ఫైర్ కూడా ఒకటి. ఈసారి కూడా సూర్యగ్రహణం సమయంలో సూర్యుడు చుట్టూ అగ్ని వలయంలా కనిపించానుంది. ఈ అరుదైన దృశ్యం భారతదేశంలో కూడా కనిపిస్తుందో లేదో తెలుసుకుందాం.

### సూర్యగ్రహణం ఎన్ని రకాలు?

సూర్యగ్రహణం గురించి మాట్లాడుతే మొత్తం 3 రకాలు ఉన్నాయి. మొదటి సూర్యగ్రహణాన్ని సంపూర్ణ సూర్యగ్రహణం అంటారు. సంపూర్ణ సూర్యగ్రహణంలో చంద్రుడు భూమిని పూర్తిగా కప్పేస్తాడు. ఈ సమయంలో చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉంటాడు. భూమిపై సూర్యుడి వెలుగు పడకుండా చంద్రుడు కప్పెయ్యండతో పూర్తి అంధకారం కమ్ముకుంటుంది.రెండవ గ్రహణాన్ని పాక్షిక సూర్యగ్రహణం అంటారు. ఇందులో చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కవర్ చేయడు. చంద్రుడి నీడ సూర్యుడిలోని కొంత భాగాన్ని కప్పి ఉంచితే సూర్యుడి నీడ పాక్షికంగా భూమిపై పడుతుంది. ఈ పరిస్థితిని పాక్షిక సూర్యగ్రహణం అంటారు.ఈ సమయంలో సూర్యుడి కొంత భాగమే కనిపిస్తుంది. మిగతా భాగం నల్లగా ఉంటుంది.

## సుప్రీం కోర్టుకు తిరుమల లడ్డు వివాదం నేడు

## విచారించనున్న ఉన్నత న్యాయస్థానం



తిరుమల లడ్డు వివాదం మరింత ముదురుతోంది. ఈ లడ్డు కల్తీ వ్యవహారంలో ఒక వైపు సిట్ దూకుడు పెంచగా, మరో వైపు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. లడ్డు కేసులో నిజనిజాలు బయటకు తీయాలని డిమాండ్ పెరుగుతోంది. అటు అధికార పార్టీ కుటమి ప్రభుత్వం, ఇటు వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధాలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే నేడు సుప్రీంకోర్టులో తిరుమల లడ్డు వివాదం కేసు విచారణకు రానుంది. దీనిపై జస్టిస్ బి.ఆర్ గవాయి, కె.వి విశ్వనాథన్ ధర్మాసనం విచారణ జరపనుంది. కోర్టు నంబర్ 3 లో ఐటెం నెంబర్ 63గా తిరుమల లడ్డు కేసు నమోదైంది. తిరుమల లడ్డు ప్రసాద కల్తీ వివాదంలో నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు వైఎస్ఆర్సీపీ ఎంపీ వైవి సుబ్బారెడ్డి.ప్రసాద కల్తీపై చంద్రబాబు వ్యాఖ్యలపై వాస్తవాలు తేల్చేందుకు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారు. అంతేకాదు ఈ లడ్డు ప్రసాద కల్తీపై రచయిత విక్రమ్ సంపత్ సహా పలువురు కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దాఖలు చేసిన పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం విచారణ జరపనుంది.అయితే తిరుమల తిరుపతి దేవస్థానం (%uణ%) శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రపంచవ్యాప్తంగా భక్తులున్నారు. నిత్యం కోట్లాది రూపాయలు విలువ చేసే కానుకలు సమర్పిస్తుంటారు భక్తులు. అత్యంత ఆదాయం కలిగిన ఆలయాల్లో తిరుమల మొదటి స్థానంలో ఉంటుంది. వీటన్నింటికీ మించి స్వామివారి 'ప్రసాదం' లడ్డుకు ఎంతో విశిష్టత, ప్రాధాన్యత ఉంది. సామాన్యుడి నుంచి ప్రధాన మంత్రి వరకు ఈ లడ్డు ప్రసాదాన్ని ఇష్టపడుతుంటారు.

## ఈ ఆకులు మాములు మెడిసిన్

## కాదు 120 వ్యాధులకు చెక్ కిడ్నీల్లో రాళ్లన్నీ ఖతం



ఉసిరిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. రోజుకో యాపిల్ తినలేని వారు ఒక ఉసిరి తింటే చాలని పెద్దలు చెబుతూ ఉంటారు., అయితే కాయలు మాత్రమే.. ఉసిరి ఆకులతో కూడా శరీరానికి ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి. ఎన్నో రకాల వ్యాధుల నయం చేయడంలో ఉసిరి ఆకులు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ప్రమాదకర హెపటైటిస్ వంటి వ్యాధులకు కూకు ఉసిరాకుతో చెక్ పెట్టవచ్చు. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే.. మన గట్ హెల్త్ కూడా చాలా బాగుంటుంది. ఉసిరి ఆకులు వగరగా ఉంటాయి. కాస్త తీపి రుచి కూడా మిళితం అయినట్లు ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం మన శరీరంలో 3 రకాల దోషాలు ఉంటాయి. వాత, పిత్త, కఫ. ఈ దోషాలకు విరుగుడు ఉసిరి ఆకు అంటున్నారు ఆయుర్వేద వైద్యులు. ఉసిరి ఆకులు పప్పు వంటి వాటిల్లో వేసుకోవచ్చుట. ఇక పొడిలాగా మార్చి కూడా వినియోగించవచ్చుట. బ్లడ్ డిజార్డర్స్, ఇన్ఫమేషన్, మలేరియా, యూరినరీ ట్రాక్ట్ ఇనెఫెక్షన్ వంటి 120 వ్యాధుల చికిత్సలో ఉసిరి ఆకులు ఉపయోపడతాయని చెబుతున్నారు.ఉసిరి ఆకుల పొడి తీసుకుంటే.. కడుపులో అల్సర్ వంటి సమస్యలు నయమవుతాయట. ఉసిరి ఆకుల్లో ఉండే యాంటీ-ఆక్సిడెంట్, యాంటీ-వైరల్ లక్షణాల వల్ల లివర్ డ్యామేజ్ నుంచి బయటపడొచ్చు. అలానే లివర్ ఫంక్షనింగ్ మెరుగుపడుతుంది. ఉసిరితోని పోషకాలు.. కాలేయ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఉసిరి ఆకల పొడిని తీసుకోవడం వల్ల దగ్గు, కఫం, జ్వరం వంటి లక్షణాల నుండి రిలీఫ్ ఉంటుంది. ఉసిరి బాడీలోని రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.అలానే మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో ఇప్పుడు చాలామంది ఇబ్బంది పడుతున్నారు. అలాంటివారు ఉసిరి ఆకుల పొడి తినడం వల్ల చాలా మంచి రిజల్ట్ ఉంటాయట. కిడ్నీ వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాదు పిత్తాశయ రాళ్ల నివారణలోనూ ఉసిరి ఆకులు ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు తేలింది.

## నేటి యువత ఎందుకు గుండెపోటుకు గురవుతున్నారు

## ఎలా నివారించాలో నిపుణులు సలహా ఏమిటంటే



జార?ండ్‌లో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్ కోసం రన్నింగ్ టెస్ట్ జరిగింది. ఇందులో పాల్గొన్న చాలా మంది యువకులు రేసులో మరణించారు. పరిగెత్తుతుండగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఇలాంటి కేసులు గత కొన్నేళ్లుగా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ప్రతిరోజూ ఇందుకు సంబంధించిన కొత్త కొత్త కేసులు వెలుగులోకి వస్తూ ఆందోళన కలిగిస్తున్నాయి. పార్టీలో డ్యాన్స్ చేస్తూ కొందరు, జిమ్ చేస్తూ కొందరు గుండెపోటుకు గురవుతున్నారు. ఆడుతూ, పాడుతూ మరణిస్తున్న కేసులన్నీ యువతలో ఎక్కువగా కనిపిస్తున్నాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ సంఘటనలు నేటి జనరేషన్ కు ఒక హెచ్చరిక. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తమ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ సంవత్సరం ప్రపంచ హృదయ దినోత్సవం సెప్టెంబర్ 29 న జరుపుకుంటున్నారు. ఈ రోజుని గుండె జబ్బులపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఎంపిక చేశారు. యువత గుండెపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే గుండె ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకోసం గుండె ఆరోగ్యానికి సంబంధించిన ప్రమాదాలను గుర్తించేందుకు ఈసీజీ, సీటీ స్కాన్, యాంజియోగ్రఫీ వంటి టెక్నిక్‌లను ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

### గుండెపోటు కేసులు ఎందుకు పెరుగుతున్నాయంటే..?

యువతరంలో మానసిక ఒత్తిడి, చెడు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా గుండెపోటు, గుండె ఆగిపోవడం, గుండె నొప్పి వంటి కేసులు గణనీయంగా పెరగడానికి ఇవే కారణాలు. అందువల్ల ఏ వయస్సులో ఉన్న వారైనా సరే గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించుకోవడం ప్రస్తుతం చాలా ముఖ్యం.

## ఆదివారం కూల్చివేతలేంటి చంచల్‌గూడ

## చర్లపల్లికు పంపిస్తే తెలుస్తుంది హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం



నగరంలో ఓ వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు మూసీ నది పరివాహక ప్రాంతంలో ఇళ్లకు మార్కింగ్ ప్రక్రియ తెలంగాణను షేక్ చేస్తున్నాయి.. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు హైడ్రాపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హైడ్రాకున్న చట్టబద్ధతను ధర్మాసనం ప్రశ్నించింది. పొలిటికల్ బాసుల కోసం పనిచేస్తే ఇబ్బందుల్లో పడతారని హైకోర్టు అధికారులను హెచ్చరించింది. ఈ సందర్భంగా ఆదివారం కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.. రాజకీయ నేతల కోసం పనిచేస్తే ఇబ్బందుల్లో పడతారని.. చంచల్ గూడ, చర్లపల్లికు పంపిస్తే తెలుస్తుందంటూ హై కోర్ట్ పేర్కొంది.ఇష్టానుసారంగా భవనాలను కూల్చేస్తే జీవో99పై స్టే ఇస్తామంటూ న్యాయస్థానం పేర్కొంది.. ప్రజల నమ్మకాన్ని కోల్పోవద్దన్న హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రా కమిషనర్, అమీన్‌పూర్ తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసింది. హైడ్రా కూల్చివేతలపై సోమవారం విచారణ జరిపింది.. విచారణకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా హాజరయ్యారు.. విచారణ అనంతరం హైకోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. విచారణకు హాజరైన హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. తహశీల్దార్ తీరుపై కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. భవనాన్ని 48 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చి 40 గంటల్లోపే ఎలా కూల్చుతారంటూ సీరియస్ అయ్యింది. ఆదివారం కూల్చివేతలపై మండిపడిన ధర్మాసనం.. ఇలా చేయడం కరెక్ట్ కాదంటూ పేర్కొంది. వీకెండ్‌లోనే కూల్చివేతలు ఎందుకని హైకోర్టు ప్రశ్నించగా.. అమీన్‌పూర్‌లో కేవలం పరికరాలు మాత్రమే సమకూర్చామని హైడ్రా కమిషనర్ హైకోర్టుకు తెలిపారు. ఆదివారం ఎలా పరికరాలు సమకూరుస్తారు.. ఆదివారం కూల్చడంలో మీ ఉద్దేశం ఏమిటంటూ ధర్మాసనం ప్రశ్నించింది.. రేపు చార్మినార్ తహశీల్దార్ వచ్చి.. చార్మినార్, హైకోర్టును కూల్చడానికి పరికరాలు అడుగుతారు%ూ% కూల్చేస్తారా..? అంటూ రంగనాథ్‌ను ప్రశ్నించింది.హైడ్రా అంటే కేవలం కూల్చివేతలు చేయడమేనా.. ప్రజల నమ్మకాన్ని కోల్పోవద్దంటూ హైకోర్టు సూచించింది.. పెద్దలు, పేదల మధ్య వ్యత్యాసాలు చూస్తున్నారా..? మూసీ విషయంలో యాక్షన్ ప్లాన్ ఏమిటి..? అంటూ ప్రశ్నించింది.

## మీకు అర్ధమవుతోందా అది కూడా

## గుండెపోటు లక్షణమే ఆ నొప్పిని లైట్ తీసుకోవొద్దు



ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు మరణాలు భారీగా పెరుగుతున్నాయి.. భారతదేశంలో కూడా చిన్నా పెద్దా.. అనే తేడా లేకుండా చాలామంది గుండెపోటుకు గురవుతున్నారు.. అయితే.. గుండె కండరాల భాగానికి తగినంత రక్తం అందనప్పుడు, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అయితే.. గుండెపోటుకు ముందు శరీరం మనకు కొన్ని సంకేతాలను అందిస్తుంది.. ఆ లక్షణాలను చాలా మంది విస్మరిస్తుంటారు. అలా విస్మరించడం, నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య మరింత జటిలం అయి.. ప్రాణాలు తీసే ప్రమాదం పెరుగుతుంది. గుండెపోటు అకస్మాత్తుగా వచ్చి.. 2-3 నిమిషాల్లో నొప్పి వేగంగా పెరుగుతుంది. ఈ నొప్పి కుడి, ఎడమ, ఛాతీ మధ్యలో, దవడ లేదా ఎడమ చేతికి వ్యాపిస్తుంది.అయితే.. ఈ సైలెంట్ కిల్లర్ గుండెపోటు లక్షణాలకు సంబంధించి ఇటీవల ఒక కొత్త అధ్యయనం షాకింగ్ విషయాలను వెల్లడించింది. దీనిలో చెవుల్లో నొప్పి, భారం కూడా గుండెపోటు 'నిశ్శబ్ద' లక్షణాలలో ఇది కూడా కావచ్చని పేర్కొంది. చెవిలో నొప్పి, చెవిలో భారం కూడా గుండెపోటు లక్షణం కావచ్చునని అమెరికన్ నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్‌సీబీఐ) ప్రచురించిన పరిశోధనలో వెల్లడించింది.ఈ అధ్యయనం ప్రకారం.. గుండెపోటు సమయంలో రక్తం గడ్డకట్టడం గుండె సిరల్లో అడ్డంకిని కలిగించడమే కాకుండా, ఈ గడ్డలు చెవి సిరల్లోకి కూడా చేరుతాయి. ఇది చెవి నొప్పి, భారం లేదా వినికిడి లోపం వంటి సమస్యలను కలిగిస్తుంది.

**500 మంది రోగులపై పరిశోధన:** పరిశోధకులు 500 మందికి పైగా హృద్రోగులను అధ్యయనం చేశారు. గుండెపోటు వచ్చిన రోగులలో 12% మందికి చెవి సంబంధిత సమస్యలు ఉన్నాయని కనుగొన్నారు. ఈ వ్యక్తులలో చాలామంది చెవులలో నొప్పిని అనుభవించారు. కొందరు చెవుల్లో బరువు లేదా వినికిడి లోపంతో సమస్యలను ఎదుర్కొన్నారు.

### నిపుణుల అభిప్రాయం ప్రకారం..

ఈ అధ్యయనం ప్రధాన పరిశోధకుడైన డా. డేవిడ్ మిల్లర్ మాట్లాడుతూ.. చెవిలో నొప్పి లేదా భారం గుండెపోటు సంభావ్య లక్షణం కావచ్చన్నారు. ప్రత్యేకించి ఇది అకస్మాత్తుగా, స్పష్టమైన కారణం లేకుండా చెవి నొప్పి సంభవించినప్పుడు.. వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యమన్నారు. అయితే, చెవి నొప్పి లేదా బరువు మాత్రమే గుండెపోటుకు సంకేతం కాదని కూడా ఆయన వివరించారు. ఇది చెవి ఇన్ఫెక్షన్, సైనస్ లేదా మైగ్రేన్ వంటి ఇతర సమస్యల లక్షణం కూడా కావచ్చన్నారు. అందువల్ల, ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించడం అవసరమంటూ తెలిపారు.ఛాతీ నొప్పి లేదా శ్వాసలోపం వంటి కొన్నిసార్లు గుండెపోటు, సాంప్రదాయిక లక్షణాలు కనిపించవని కూడా ఈ అధ్యయనం చూపించింది. అటువంటి పరిస్థితిలో, చెవి నొప్పి, భారం వంటి కనిపించని లక్షణాలపై దృష్టి పెట్టడం అవసరం. ముఖ్యంగా వృద్ధులు, మధుమేహ రోగులలో, ఇది గుండెపోటుకు సంకేతం.. గుండెపోటుపై అవగాహన పెంచడంతోపాటు అందులో దాగివున్న లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, తద్వారా సరైన సమయంలో చికిత్స చేయవచ్చని డాక్టర్ మిల్లర్ చెప్పారు.

### గుండెపోటు లక్షణాలు ఎలా ఉంటాయంటే..

గుండెలో ఆకస్మికంగా నొప్పి వస్తుంది.. ఛాతీలో నొప్పి, బిగుతుగా ఉండటం.. ఒత్తిడి.. తీవ్రమైన నొప్పి దవడ నుంచి మెడ వరకూ పాకుతుంది. ఆకస్మిక మైకము, వికారం, శరీరం అంతా చెమటలు పట్టి చల్లగా అయిపోతుంది. ఊపిరి తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతుంటారు. వేగవంతమైన హృదయ స్పందన, కడుపులో అసౌకర్యం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

## చెడు కొలెస్ట్రాల్‌ను వేగంగా తగ్గించే కూరగాయలు ఏంటో తెలుసా



గుండె, మెదడుకు తగినంత రక్త సరఫరా జరగకపోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ సంభవిస్తాయి. అయితే, మీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించవచ్చు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించే అనేక కూరగాయలు ఉన్నాయి.అధిక కొలెస్ట్రాల్‌ను సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం ప్రారంభించినప్పుడు, అది ధమనులలో చేరడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా గుండె, మెదడుకు రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. గుండె, మెదడుకు తగినంత రక్త సరఫరా జరగకపోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ సంభవిస్తాయి. అయితే, మీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించవచ్చు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించే అనేక కూరగాయలు ఉన్నాయి. అధిక కొలెస్ట్రాల్‌ను సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం ప్రారంభించినప్పుడు, అది ధమనులలో చేరడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా గుండె, మెదడుకు రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. గుండె, మెదడుకు తగినంత రక్త సరఫరా జరగకపోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ సంభవిస్తాయి. అయితే, మీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించవచ్చు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించే అనేక కూరగాయలు ఉన్నాయి.

**1 / 7**

పాలకూర- దీనిని తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. బచ్చలికూర ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడానికి అనుమతించదు. రోజూ బచ్చలికూర తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గుతుంది.

పాలకూర- దీనిని తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. బచ్చలికూర ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడానికి అనుమతించదు. రోజూ బచ్చలికూర తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గుతుంది.

**2 / 7**

ఓక్రా (బెండకాయ)- ఓక్రాలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా పెక్టిన్, ఇది పేగులలో బైల్ యాసిడ్‌లు, కొలెస్ట్రాల్‌ను బంధించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో శ్లేష్మం కూడా ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. ఇది శరీరం నుండి టాక్సిన్స్, అదనపు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. లేడీఫింగర్ రెగ్యులర్ వినియోగం మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.ఓక్రా (బెండకాయ)- ఓక్రాలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా పెక్టిన్, ఇది పేగులలో బైల్ యాసిడ్‌లు, కొలెస్ట్రాల్‌ను బంధించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో శ్లేష్మం కూడా ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. ఇది శరీరం నుండి టాక్సిన్స్, అదనపు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. లేడీఫింగర్ రెగ్యులర్ వినియోగం మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

**3 / 7**

బ్రోకలీ- శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడే అనేక రకాల పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్‌తో పాటు ఫైటోకెమికల్స్ కూడా ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మంటను తగ్గించడంలో సహాయపడతాయి.

బ్రోకలీ- శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడే అనేక రకాల పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్‌తో పాటు ఫైటోకెమికల్స్ కూడా ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మంటను తగ్గించడంలో సహాయపడతాయి.

**4 / 7**

క్యారెట్లు- క్యారెట్‌లో కరిగే ఫైబర్, ముఖ్యంగా పెక్టిన్ పుష్కలంగా ఉంటాయి. ఇది పేగులో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు సహాయపడుతుంది. క్యారెట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ ధమనులలో ఆక్సీకరణ ఒత్తిడి, వాపును నివారించడంలో కూడా పాత్ర పోషిస్తాయి. దీన్ని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

క్యారెట్లు- క్యారెట్‌లో కరిగే ఫైబర్, ముఖ్యంగా పెక్టిన్ పుష్కలంగా ఉంటాయి. ఇది పేగులో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు సహాయపడుతుంది. క్యారెట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ ధమనులలో ఆక్సీకరణ ఒత్తిడి, వాపును నివారించడంలో కూడా పాత్ర పోషిస్తాయి. దీన్ని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**5 / 7**

వంకాయలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ పేగులలో కొలెస్ట్రాల్ శోషణను నెమ్మదిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వంకాయలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి రక్త నాళాలను ఆక్సీకరణ నష్టం నుండి కాపాడతాయి. వంకాయలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ పేగులలో కొలెస్ట్రాల్ శోషణను నెమ్మదిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వంకాయలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి రక్త నాళాలను ఆక్సీకరణ నష్టం నుండి కాపాడతాయి.

**6 / 7**

కాలే – ఇది ఒక క్రూసిఫెరస్ కూరగాయలు. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాలేలో ఉండే ఫైబర్ రక్తం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది మీ ఆహారంలో చేర్చడానికి గుండె ఆరోగ్యకరమైన కూరగాయగా మారుతుంది.

కాలే – ఇది ఒక క్రూసిఫెరస్ కూరగాయలు. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాలేలో ఉండే ఫైబర్ రక్తం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది మీ ఆహారంలో చేర్చడానికి గుండె ఆరోగ్యకరమైన కూరగాయగా మారుతుంది.

## అజీర్తి సమస్యలకు అసలు కారణం అదే ముందు ఆ అలవాటు మార్చుకోండి



కడుపు ఆరోగ్యం బాగా లేకుంటే మూడ్ కూడా బాగోదు. జీర్ణకోశ రుగ్మతల కారణంగా తరచూ కడుపులో నొప్పి, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. దీంతో దాదాపు ప్రతిరోజూ గ్యాస్ బర్న్ సమస్య వేధిస్తుంది అయితే, ఈ గ్యాస్-గుండె మంట ప్రధాన కారణం గతితప్పిన ఆహారపు అలవాట్లు. నిబంధనలకు విరుద్ధంగా తినడం వల్ల ఈ విధమైన లక్షణాలు కనిపించడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా నూనె-మసాలా ఆహారం, ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయాలు ఎక్కువగా తీసుకుంటే జీర్ణ రుగ్మత సమస్య అంత తేలికగా వదిలిపోదు. అజీర్తి సమస్య రాకుండా ఉండాలంటే ఆహార అలవాట్లు మార్చుకోవాలి. కానీ చాలామందికి ఇంట్లో తయారుచేసిన ఆహారం తిన్న తర్వాత కూడా ఇదే విధమైన జీర్ణ సమస్యలతో బాధపడుతుంటారు. కాబట్టి ఆహారంతో పాటు, జీవనశైలిని కూడా మార్చుకోవాలి. అజీర్తిని నివారించడానికి ఇక్కడ కొన్ని ఆయుర్వేద చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే కడుపు సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది.

### మధ్యాహ్నం తర్వాత ఫాస్ట్ ఫుడ్ తినకూడదు

కొన్నిసార్లు రుచికరమైన, ఫాస్ట్ ఫుడ్ కనిపిస్తే తినకుండా ఉండలేరు. అది పిజ్జా అయినా, బిర్యానీ అయినా.. వీటిని మధ్యాహ్నం భోజనంలో అస్సలు తీసుకోకూడదు. ఇటువంటి భారీ, కొవ్వు పదార్థాలను మధ్యాహ్నం, రాత్రి సమయంలో తీసుకోవడం పూర్తిగా నివారించాలి. ఈ అలవాటు మార్చుకుంటే దాదాపు సగం జీర్ణ సమస్యలను దూరం చేసుకోవచ్చు. అలాగే బరువు కూడా అదుపులో ఉంటుంది.

### రోజూ వాకింగ్ చేయాలి

బద్ధకంగా జీవించడం వల్ల జీర్ణ సమస్యలను నివారించలేం. మధ్యాహ్నం అయినా, రాత్రి అయినా భోజనం చేసి పడుకోవడం మంచి అలవాటు కాదు. బదులుగా భోజనం తర్వాత 30 నిమిషాలు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేస్తే ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. అలాగే అనేక వ్యాధుల ప్రమాదాన్ని నివారించవచ్చు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com